3

# లూకా:

# క్రీస్తు, మనుష్య కుమారుడు

**శీర్షిక**

లూకా సువార్త రచయిత యొక్క పేరుతో పిలువబడింది. రచయితయైన లూకాను "ప్రియుడైన వైద్యుడుగా" (కొలొస్సయులకు 4:14) అనేక మంది ఆది రచయితలు గుర్తించారు. దీనిని అంతరంగ రుజువులు దృఢపరుస్తున్నాయి (ఉదాహరణకు, రచయిత అనేక వైద్య సంబంధమైన పదాలను ఉపయోగించాడు).

**పూర్వ చరిత్ర**

లూకా రచనలోని పరిచయం (1:1–4) థెయొఫిలాకు వ్రాయడం ("దేవుడు ప్రేమించువాడు") ఈ రచనలోని ఒక విశేషమైన సంగతి. ప్రభువైన యేసు జీవించిన కాలంలో ఇతడు ఆయన శిష్యుడైయుండినవాడు కాడనే తీర్మానానికి ఈ పరిచయం మనలను నడిపిస్తుంది. అతడు పౌలుచే తరువాత కన్వర్ట్ చేయబడినవాడై ఉండొచ్చు. లూకా కేవలం పరిశుద్ధాత్మకు లేఖకుడు మాత్రమే గాక, "నిజంగా ఏమి జరిగినవో" అతడు వాటిని వ్యక్తిగతంగా పరిశోధించినట్టును పరిచయం చూపుతోంది. లూకాకు లభ్యమైన సమాచారపు మూలములలో పౌలుకు అనుగ్రహింపబడిన ప్రత్యేకమైన బయల్పాటులోనివై ఉండవచ్చు (1 కొరింథీయులకు 11:23). క్రీస్తు జీవితాన్ని గూర్చిన ఆరంభ సమాచారం యేసు తల్లియైన మరియ యొద్దనుండి వచ్చినట్టు పారంపర్యం అంటుంది.

అపొస్తలుల కార్య గ్రంథం లూకా రచనకు శేషంగా ఉండడం లూకా రచన యొక్క విశేషమైన సంగతి. అపొస్తలుల కార్యములు (లూకా 1:1–4ను అపొస్తలుల కార్యములు 1:1తో పోల్చు). అపొస్తలుల కార్యములలోని ఉత్తమ పురుషంలో వ్రాయబడిన వాక్య భాగాలు (అపొస్తలుల కార్యములు 16:10; 20:5; 21:1; మొదలైనవి), లూకా తరచుగా పౌలుతో ప్రయాణం సాగించినట్టు సూచిస్తాయి. లూకా ఖచ్చితమైన చరిత్రకారుడని ఇటీవల పురావస్తు శాస్త్ర పరిశోధనలు దృఢపరుస్తాయి – యేసు జీవితానికి సంబంధించిన అతని రచనకు వెనువెంట జరిగిన కార్యములకు ఎక్కువ ప్రామాణికతను ఇస్తాయి.

మార్కువలె లూకా కూడ యూదేతర శ్రోతకు వ్రాసినట్టున్నాడు. మార్కుదైతే కార్య సాధక రోమీయులకు మల్చబడియుండగా, లూకా రచన వివేకికి, విద్యార్థికి వ్రాయబడినట్టు

కన్పిస్తుంది. లూకాకు గ్రీకు శ్రోతలు మనస్సులో ఉన్నట్టు అనేకమంది తీర్మానించారు. లూకా తానే గ్రీసు దేశస్థుడైయుంటే (అలా అయ్యుండే వీలుంది; కొలొస్సయులకు 4:10, 11, 14 చదువు), అతడు మాత్రమే క్రొత్త నిబంధనలో యూదేతర రచయిత.

లూకా సువార్త యేసు యొక్క పరిపూర్ణ మానవత్వాన్ని, "మనుష్య కుమారుడని" నొక్కి చెప్పుతుంది. దీనికి భిన్నంగా యోహాను యేసు దేవత్వాన్ని, "దేవుని కుమారుడని" నొక్కి చెప్పుతున్నాడు. 19:10లో "నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను" అంటూ ఈ రచన సంగ్రహం చేయబడింది.

అపొస్తలుల కార్య గ్రంథం తటాలున ముగించబడినందున, క్రీ.శ. 62 ప్రాంతంలో, రోములో పౌలు యొక్క తొలి విచారణకు ముందు లూకా తన రచనను ముగించి యుండవచ్చు. లూకా తన సువార్త రచనను అపొస్తలుల కార్యములు వ్రాయడానికి కొంచెం ముందు రాసియుంటే, దీనిని క్రీ.శ. 60–62 ప్రాంతంలో రాసి ఉండవచ్చు. ఈ విధంగా సినాప్టిక్ గాస్పుల్స్ 60ల ఆరంభ కాలంలో పూర్తి చేయబడియుండవచ్చు. (మత్తయి: "క్రీస్తు, రాజు"; మార్కు: "క్రీస్తు, సేవకుడు" అనే వ్యాసాలను చూడు.)

"సినాప్టిక్ గాస్పుల్స్" సమస్యను గూర్చి కొన్ని మాటలు చెప్పవలసియుంది. దీని విషయమైన "సమస్య" విశ్వాసులకు, అవిశ్వాసులకు వేరు వేరుగా ఉంటుంది. అక్షరార్థమైన దైవప్రేరేపణను నమ్మేవారు ఒకే కథ యొక్క వివరాలను రచయితలు ఎందుకు మార్చారు అనేదానితో సతమతమౌతారు. వాస్తవానికి, సాక్షుల నమ్మకత్వాన్ని అది పెంచుతుంది. ఒకే సాక్ష్యాన్ని అక్షరానికి అక్షరంగా చెప్పే సాక్షులను మనం అనుమానిస్తాం. ఇతరులకైతే, ఆ మూడు రచనలు ఎందుకు *ఒకేవిధంగా* ఉన్నాయి అనేది "సినాప్టిక్ గాస్పుల్ యొక్క సమస్యగా" ఉంది. అనేకమైన సిద్ధాంతాలు లేచాయి: లేఖకులు ఒకరినుండి ఒకరు కాపీ చేశారని; అందరు ఒకే మూలంనుండి కాపీ చేశారని, వగైరాలు వచ్చాయి. ఒకేవిధంగా ఉంటే సమస్యలు కావలసిన అవసరం లేదు ఎందుకంటే సువార్త రచనలన్నింటికి ఒకే *గ్రంథకర్త* ఉన్నాడు: ఆయన దేవుని పరిశుద్ధాత్మ (2 తిమోతి 3:16, 17; 2 పేతురు 1:21ని గమనించు).

**అవుట్‌లైన్**

I. మనుష్య కుమారుని సిద్ధపాటు (1:1–4:13).
   A. బేత్లెహేమునందు ఆయన జననం.
   B. నజరేతులో ఆయన బాల్య దినాలు.
   C. యొర్దానులో ఆయన బాప్తిస్మం.
   D. ఆయన పూర్వ చరిత్ర (వంశావళి).
   E. సాతానుతో ఆయన యుద్ధం.

II. మనుష్య కుమారుని శక్తి (4:14–9:50).
   A. పరిచర్య ప్రారంభించబడింది (4:14–5:16).
   B. పరిచర్య విమర్శించబడింది (5:17–6:11).

C. పరిచర్య కొనసాగింది (6:12–8:56).
D. పరిచర్య శిఖరాగ్రము చేరుకుంది (9:1–50).

III. మనుష్య కుమారుని సువార్త ప్రకటన (9:51–18:30).
A. యేసు "యెరూషలేము వెళ్ల అభిముఖుడై" (9:51–13:21).
B. "యెరూషలేముకు ఆయన ప్రయాణాన్ని" ప్రారంభించారు (13:22–17:10).
C. యెరూషలేమునకు ఆయన గలిలయ సమరయల గుండా వెళ్లారు (17:11–18).

IV. మనుష్య కుమారుని భావోద్వేగము (18:31–23:56).
A. చివరి ప్రయాణము (18:31–19:27).
B. చివరి వారము (19:28–22:46).
C. చివరి దినము (22:47–23:56).

V. మనుష్య కుమారుని పరిపూర్ణత (24).
A. పునరుత్థానము (24:1–49).
B. ఆరోహణము (24:50–53).

**లూకా సువార్తనుండి పాఠాలు**

సినాప్టిక్ గాస్పుల్స్‌లోని దేనికంటెను లూకాలో బహు విశేషమైన సమాచారం ఉంది. ఉదాహరణకు, లూకా మాత్రమే యేసు జననము, ఆయన బాల్యాన్ని గూర్చి తెలిపాడు. "మనుష్య కుమారుని సువార్త ప్రకటన" అనే IIIవ భాగం లూకాకు ప్రత్యేకించినదైయుంది. ఈ భాగంలో, ప్రపంచానికే బహు ప్రీతికరమైన కథలో ఒకటి: తప్పిపోయిన కుమారుని ఉపమానముంది (15:11–32).

లూకా సువార్తలో ప్రత్యేకించి నొక్కి చెప్పిన విషయముంది. ఉదాహరణకు, మరియ, నాయీను విధవరాలు, పాపాత్మురాలైన స్త్రీ మొదలైన స్త్రీలకు ప్రత్యేకమైన శ్రద్ధ చూపబడింది. అది ప్రభువు యొక్క ప్రార్థనా జీవితాన్ని నొక్కి చెప్పింది. యేసు జీవితంలోని ప్రాముఖ్యమైన సంఘటనలన్నిటిలో అది కన్పిస్తుంది. ఆయన ప్రార్థిస్తుండేవారు (3:21; 6:12, 13; 9:18నుండి.; మొదలైనవి).

యేసు నిజంగా కన్య గర్భమందు జన్మించాడని, ఆయన నిజంగా మనుష్యుల దేహాలను స్వస్థపరచాడని, ఆయన సిలువపై నిజంగా చనిపోయాడని (ఆయన కేవలం మూర్ఛిల్లలేదని) యేసు శరీర పునరుత్థానం పొందాడని వ్రాసింది మూఢ నమ్మకాలు గల చదువు, సభ్యత, తెలివిలేని వ్యక్తి కాదు, అతడు విద్యావంతుడైన వైద్యుడు. మనం సువార్త రచనలను అవి దాఖలు చేసినవాటినన్నిటిని నమ్మవచ్చు.

## ఎమ్మాయుకి పోయే మార్గంలో (లూకా 24:13-35)

ఎమ్మాయు "రోడ్డు" మీద జరిగిన ఆశ్చర్యకరమైన సంభవం (24:13-35; మార్కు 16:12, 13 చూడు) భూ చరిత్రలో కని విని ఎరుగని - అక్కడ మాత్రమే జరిగిన ఒక వినువింతైన సంభవమనేదాన్ని చూద్దాం.

ప్రభువైన యేసు మృతులలోనుండి లేపబడిన సాయంత్రపు వేళ ఈ సంఘటన సంభవించింది. చర్చనీయాంశం - "నిరీక్షణ" - భంగం చేయబడిన నిరీక్షణ: "ఇశ్రాయేలును విమోచింపబోవువాడు ఈయనే అని మేము నిరీక్షించియుంటిమి" (21 వ.). నాతో కూడ "ఎమ్మాయు రోడ్డు మీద రమ్ము."

I. నిరీక్షణ ధ్వంసం చేయబడింది (24:13, 14).
   A. క్లెయొపాయు (24:18) మరి యొకడును ఎమ్మాయువైపుకు వెళ్లుతున్నారు. అది యెరూషలేమునుండి రమారమి 7 మైళ్ల దూరంలో ఉంది. వసంత కాలంలో తమ స్వగ్రామం వెళ్లుతుండే ప్రయాణం సంతోషంగా ఉండాలి, కాని వారు ఒక సమాధి కార్యక్రమంనుండి యింటికి వెళ్లుతున్నారు. ఆ సమాధి కార్యక్రమం ఎవరిదో కాదు - ఎవరియందు వారు తమ విశ్వాసాన్ని, నిరీక్షణను పెట్టుకున్నారో ఆయన సమాధి కార్యక్రమం - యేసు సమాధి కార్యక్రమం.
   B. యేసు మరణాన్ని గూర్చియు, ఖాళీ సమాధి యొక్క అద్భుతాన్ని గూర్చియు వారు నడుస్తూ మాట్లాడుకొంటున్నారు (24:22-24). వారు మాట్లాడుకొంటూ, చర్చించుకొంటూ, ఆలోచించుకొంటూ పోతున్నారు (24:15), కాని వారికి సంతృప్తికరమైన జవాబు దొరకలేదు. వారి నిరీక్షణ గతించిపోయింది.

II. నిరీక్షణ ఉజ్జీవింపజేయబడింది (24:15-27).
   A. యేసు వారిని కలిసికొన్నారు, అయితే వారాయనను గుర్తుపట్టలేదు (16 వ.). అది దైవికమైన జోక్యంవలన కావచ్చు, లేదా పునరుత్థానపు అవకాశానికి వారు "తమ కండ్లను మూసికొని యుండవచ్చు" (మత్తయి 13:15). విశ్వాస లేమినిబట్టి ప్రభువు మనకు సమీపంగా ఉన్న సంగతిని తరచుగా చూడ తప్పిపోతాం (2 రాజులు 6:17).
   B. వారు ఎందుకు దుఃఖ ముఖులైయున్నారో ప్రభువు వారిని అడిగారు. చితికిపోయిన తమ నిరీక్షణను గూర్చి వారాయనకు చెప్పారు. అప్పుడు యేసు లేఖనములను ఉపయోగించి, దేవుని సంకల్పములో సిలువ వేయబడడం ఎలా భాగమైయుందో ఆయన వారికి చూపారు. ఆదికాండము మొదలుకొని (ఆదికాండము 3:15; కీర్తనలు 22; యెషయా 53 వంటి) లేఖనాలన్నిటిని వివరిస్తూ, అవి ఎలా తనకు

వర్తించాయో చెప్పుతున్న ప్రభువు ప్రసంగాన్ని వినడానికి నీవు యిష్టపడవా?

C. వారి నిరీక్షణ ఉజ్జీవింపజేయబడింది! యేసు వారికి "లేఖనాలను వివరిస్తుండగా" (24:32), వారి హృదయములలో ఆరిపోబోతున్న నిరీక్షణాగ్నిని తిరిగి మండించబడి మంటగా మండేవరకు రగిలించబడింది.

III. నిరీక్షణ గుర్తించబడింది (24:28–32).

A. వారు ఎమ్మాయుకు చేరినప్పుడు, యేసు వారిని విడిచి వెళ్లనైయున్నారు. (ఆయన ఎవరికిని భారంగా ఉండలేదు.) అది శిష్యులకు బహు ప్రాముఖ్యమైన సమయం. వారాయనను పోనిచ్చి ఉంటే, పునరుత్థానుడైన ప్రభువును చూచినట్టు వారెన్నడు ఎరుగ గలిగేవారు కారు. ఆ రాత్రి తమతో గడుపుమని వారాయనను కోరారు. యేసు వారి యింటికి వెళ్లారు; ఆయన నీ యింటికి కూడా రానిష్టపడతారు. ఆయన తలుపునొద్దనుండి తట్టుచున్నారు. ఆయన స్వరము విని ఆయనకు నీ హృదయం తెరవాలని కోరుతున్నారు (ప్రకటన 3:20).

B. భోజనమునొద్ద యింటి యజమాని ఆతిథ్యం చేయుట కద్దు. అయితే ఆ పాత్రను ప్రభువే వహించాలని వారు కోరినట్టున్నారు. ఆయన భోజనం కొరకు ప్రార్థన చేసినప్పుడు (ఆయన అనేక సందర్భాల్లో అలా చేశారు: 9:16; 22:19), వారాయనను గుర్తుపట్టగా (24:35), వారి హృదయాలతో ఆయన మాటలాడినట్టున్నారు. ఈయన యేసు! ఆయన సజీవుడైయున్నాడు!

C. వెంటనే వారి మధ్యనుండి అదృశ్యుడయ్యారు! శరీరంచేత ఆయన యిక మీదట పరిమితుడు కాడనే విషయం – వారు – మనము తెలిసికోవాలని ఆయన కోరుతున్నారు. ఆయన ఎక్కడైనా ఉండగలరు; ఆయన ప్రతి చోట కూడ ఉండగలరు (మత్తయి 28:20). నిరీక్షణ దాని అత్యంత దిగువ స్థాయిలో ఉన్నప్పుడు కూడ ఆయన నీ ప్రక్కన ఉంటారు!

IV. నిరీక్షణ తిరిగి చెప్పబడింది (24:33–35).

A. సువార్త సందేశము పంచుకొనుటకు ఉద్దేశింపబడింది! ఈ మనుష్యులు చెప్పడానికి వారికొక కథ ఉంది! వారు తిరిగి 7 మైళ్ల దూరమున ఉన్న యెరూషలేమునకు వచ్చారు. వారు ప్రభువును చూచినట్టు యితర శిష్యులకు చెప్పడానికి మధ్య రాత్రిలో వచ్చారు!

B. అటు తరువాత గదిలో వారి మధ్య యేసు ప్రత్యక్షమయ్యారు ... అప్పటికి శిష్యులు ఒప్పింపబడవలసియుంది. "ఎమ్మాయు రోడ్డుమీద"

ప్రయాణం సాగించిన యిద్దరు వ్యక్తులతో ఇక్కడ పాఠాన్ని మనం ముగించుకోవాలి. మృతమైన నిరీక్షణతో ప్రారంభమైన ఎమ్మాయు రోడ్డు మీద వారి ప్రయాణం సజీవముగల నిరీక్షణతో ముగించారు.

ముగింపు

A. ఒక సాధారణమైన యింట సాధారణమైన రొట్టెతో సాధారణమైన భోజనముతో అసాధారణమైన విషయాలు జరిగాయి! ఇది నీకు ఒక అసాధారణమైన దినము కావచ్చు. నీవు ప్రభువు నీ కొరకు ఉంచిన దీవెనలకు "నీ కన్నులు తెరిచి" ఆయనకు లోబడితే యిది నీకు ఒక అసాధారణమైన దినము కావచ్చు.

B. కేవలం ఆహారాన్ని గూర్చి వింటేనే నీ ఆకలి తీరదు. కేవలం నీటిని గూర్చి తెలిసికొంటేనే నీ దాహం తీరదు. వృక్షశాస్త్రాన్ని కేవలం ఎరిగితేనే, పువ్వుల సుగంధంతో నీ నాసికారంధ్రాలు నింపబడవు. కేవలం పునరుత్థానం గూర్చి ఎరిగియుంటేనే, అది నిత్య జీవమును గూర్చిన నిరీక్షణ యివ్వదు. పునరుత్థానమునందు నమ్మికయుంచి, సువార్తకు లోబడి నీ విశ్వాస విధేయతను కనుపరచుకొనుము (రోమా 6:3, 4). ప్రభువు ఈ దినాన్ని నీకు మహా ఘనమైన దినంగా ఉండేలా చేయడానికి అవకాశాన్నిమ్ము!